# కామారెడ్డిలో చరిత్ర సృష్టిస్తాం



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

- హ్యాట్రిక్ సీఎం కేసీఆర్
- అన్ని వర్గాలకు మేలు చేసేలా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో
- ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్
- బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు
- కామారెడ్డికి కేసీఆర్ రాకతో ఊహించని అభివృద్ధి : శేరి సుభాష్ రెడ్డి

నిజామాబాద్, అక్టోబర్ 20 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : కామారెడ్డి నియోజకవర్గం నుంచి కేసీఆర్ పోటీ చేస్తుండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. ప్రజలందరి తరపున మనస్ఫూర్తిగా మరోసారి కేసీఆర్‌ను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఉద్యమ బిడ్డగా రాష్ట్రం నలుమూలలా తిరిగి ప్రజల కష్టాలు తెలుసుకున్న కేసీఆర్‌తోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని చెప్పారు. కామారెడ్డి నియోజకవర్గంలో కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. కామారెడ్డి పట్టణంలో ముఖ్య నాయకులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో సుమారు 200 మంది బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి, సంక్షేమాన్ని చేసి చూపించిన నాయకుడు కేసీఆర్ అని గంప గోవర్ధన్ తెలిపారు. తొమ్మిదిన్నరేండ్ల కాలంలో ఏ రకంగా అభివృద్ధి జరిగిందో కండ్ల ముందే కనిపిస్తున్నదన్నారు.

**బ్రహ్మాండంగా కామారెడ్డి అభివృద్ధి...**

కేసీఆర్ పరిపాలనలోనే కామారెడ్డి జిల్లా కేంద్రమైన తర్వాత వందల కోట్లతో అభివృద్ధి జరిగిందని గంప గోవర్ధన్ వెల్లడించారు. మ్యానిఫెస్టోలో చెప్పకుండానే రైతుల పరిస్థితిని చూసి చలించిన కేసీఆర్... వారి కన్నీళ్లు తుడిచేందుకు రైతుబంధు తీసుకువచ్చారన్నారు. కానీ రైతును కేంద్రం ఏ విధంగా ఆదుకోవడం లేదన్నారు. గతంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇలాంటి పథకాలను తీసుకురాలేదని చెప్పారు. రైతుబిడ్డ కాబట్టే కేసీఆర్ ఈ పథకాన్ని తీసుకువచ్చారని చెప్పారు.

**అద్భుతంగా మ్యానిఫెస్టో**

ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మూడున్నరేండ్లలోనే ప్రాజెక్టును పూర్తి చేసి కేసీఆర్ రికార్డు నెలకొల్పారన్నారు. ఎక్కడ చూసినా పచ్చని పొలాలతో కళకళలాడుతున్న తెలంగాణను చూస్తుంటే కడుపు నిండుతున్నదని చెప్పారు. ఇలాంటి మంచి పనులు చేస్తున్న కేసీఆర్‌ను మూడోసారి సీఎంగా చేసేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. హ్యాట్రిక్ సీఎంగా కామారెడ్డి నుంచి గెలవబోతున్నారని చెప్పారు. తెలంగాణలో చరిత్ర సృష్టించబోతున్నామన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రకటించడంతో ప్రతిపక్షాలకు దిమ్మతిరిగిందన్నారు.

**కేసీఆర్ రాకతో ఊహించని అభివృద్ధి : ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి**

రాబోయే ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీ చేసేందుకు కామారెడ్డి నియోజకవర్గాన్ని సీఎం కేసీఆర్ ఎంచుకోవడం గొప్ప విషయని.. ఇది చాలా మంది స్వాగతిస్తున్నారని ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ రాకతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని.. ఊహించని రీతిలో కామారెడ్డి నిలువబోతున్నదన్నారు. రకరకాల పార్టీలు, అలవి కాని హామీలు ఇస్తూ ఏదో చేస్తామంటున్నారని.. అధికారంలో ఉన్న రోజులు ఏమీ చేయలేదని, వారిని తీరును ప్రజలంతా గమనిస్తున్నారు. కేసీఆర్ నాయకత్వంలో మూడోసారి ప్రభుత్వం వస్తుందని.. భారీ మెజార్టీతోనే ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. సమావేశంలో ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ తిరుమల్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్, ముఖ్య నాయకులు నిట్టు వేణుగోపాల్, నర్సింగరావు, రాజేశ్వర్, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

# సమన్వయ కమిటీ ఏర్పాటు

- సభ్యులుగా కేటీఆర్, గంప, సుభాష్ రెడ్డి
- అధిష్టానం ఆదేశాలతో ముఖ్య నాయకులతో కూర్పు
- సీఎం కేసీఆర్‌కు భారీ మెజార్టీయే లక్ష్యంగా కార్యాచరణ

నిజామాబాద్, అక్టోబర్ 20 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : కామారెడ్డి నియోజకవర్గం నుంచి సీఎం కేసీఆర్ పోటీ చేస్తుండడంతో సమన్వయ కమిటీని బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం నియమించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు నియోజకవర్గానికి ప్రత్యేకంగా సమన్వయ కమిటీ ఏర్పాటైంది. ఇందులో నియోజకవర్గంలోని కీలకమైన నేతలందరికీ స్థానం కల్పించారు. వీరి ఆధ్వర్యంలోనే ఎన్నికల ప్రచార కార్యక్రమం ముందుకు సాగనున్నది. వీరు నేతలను సమన్వయం చేయడంతో పాటు శ్రేణులతో కలిసి ప్రచార పర్వాన్ని ముందుకు తీసుకుబోనున్నారు. సమన్వయ కమిటీలో రాష్ట్ర మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, కామారెడ్డి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి సభ్యులుగా ఉన్నారు. వీరితో పాటు ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ తిర్మల్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నిట్టు వేణుగోపాల్, పున్న రాజేశ్వర్, ఎల్.నర్సింగరావు సైతం సభ్యులుగా కొనసాగుతారు. త్వరలోనే మండలాల వారీగా సమన్వయ కమిటీలను నియమించనున్నట్లు ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి పేర్కొన్నారు. బూత్ కమిటీల ఏర్పాటుతో పాటు దసరా తర్వాత కేటీఆర్ సైతం రంగ ప్రవేశం చేసి సమన్వయ కమిటీతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ప్రచార వ్యూహాలను రచించబోతున్నారు.

# కేసీఆర్ వెంటే మేమంతా..

- పలు కుల సంఘాల ఏకగ్రీవ తీర్మానం
- ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌కు తీర్మాన కాపీ అందజేత



విప్ సమక్షంలో పార్టీలో చేరిన అన్నారం గ్రామస్తులు

రామారెడ్డి, అక్టోబర్ 20 : మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన నాయీబ్రాహ్మణ, మేదరి కులానికి చెందిన 150 మంది కామారెడ్డిలో ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఎంపీపీ నారెడ్డి దశరథ్‌రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి ద్వారా తీర్మాన పత్రాలను ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌కు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు గడ్డం రవీందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు స్వామిగౌడ్, మైసాగౌడ్, బాల్‌రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థులకు వెల్లువెత్తుతున్న మద్దతు

కోటగిరి/మోర్తాడ్/బాన్సువాడ రూరల్, అక్టోబర్ 20 : రాబోయే ఎన్నికల్లో బాన్సు వాడ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీని వాసరెడ్డికే తమ పూర్తి మద్దతు ఉంటుందని కోటగిరి మండల గౌడ సంఘం నాయకులు స్పష్టం చేశారు. శుక్రవారం పొతంగల్, కోటగిరి మండలాల గౌడ కులస్తులు బాన్సువాడలో స్పీకర్‌ను కలిశారు. ఎన్నికల్లో పూర్తి మద్దతు అందిస్తామని తీర్మాన కాపీని స్పీకర్‌కు అందజేశారు. బాన్సు వాడ డివిజన్ తెలంగాణ పీఎంపీ, ఆర్ఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు స్పీకర్‌కు మద్దతు తెలిపారు. ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని స్పీకర్‌కు అందచేశారు.



స్పీకర్‌కు తీర్మాన కాపీ అందజేస్తున్నగౌడ సంఘం సభ్యులు



మోర్తాడ్‌లో తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న శాలివాహన కుమ్మరి సంఘం సభ్యులు

**మంత్రి వేములకు..**

బాల్కొండ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి వేముల ప్రశాంత్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో మద్దతు ఇస్తామని మోర్తాడ్ శాలివాహన కుమ్మరి సంఘానికి చెందిన 30 కుటుంబాల వారు ఏకగ్రీవ తీర్మానం చేశారు.

# దివ్యాంగులే బీఆర్ఎస్ స్టార్ క్యాంపెయినర్లు



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి

- దివ్యాంగులను తండ్రిలా కాపాడుతున్న సీఎం కేసీఆర్
- వారి బాధలు గుర్తించి పింఛన్ పెంపు
- వివిధ పథకాల్లో 5 శాతం రిజర్వేషన్
- ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

నందిపేట్, అక్టోబర్ 20 : రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది దివ్యాంగులే బీఆర్ఎస్ స్టార్ క్యాంపెయినర్లని ఆర్మూర్ నియోజకవర్గ అభ్యర్థి, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్‌రెడ్డి అన్నారు. థ్యాంక్యూ కేసీఆర్ సార్ అనే వివాదంతో మండల కేంద్రంలోని మైనార్టీ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం నిర్వహించిన దివ్యాంగుల 'ఆత్మీయ సమ్మేళనం'లో జీవన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. దివ్యాంగులను సీఎం కేసీఆర్ తండ్రిలా కాపాడుతున్నారన్నారు. దివ్యాంగుల బాధలను గుర్తించి పింఛన్‌ను రూ.4016కు పెంచారన్నారు. పేదలు, దివ్యాంగులకు బాసటగా నిలబడడమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమన్నారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలతో 2018, 2019లో దివ్యాంగుల సంక్షేమంలో అత్యుత్తమ రాష్ట్రంగా కేంద్రం గుర్తించి రెండుసార్లు అవార్డులు అందజేసిందని జీవన్‌రెడ్డి గుర్తు చేశారు. అన్ని కుటుంబాలకు మేలు చేకూర్చేలా సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టో రూపొందించారన్నారు. కాంగ్రెస్, బీజేపీలు ఏనాడూ దివ్యాంగులను పట్టించుకోలేదని, మానవత్వం లేని కాంగ్రెస్, బీజేపీలకు అసలైన వైకల్యం ఉందన్నారు. రాష్ట్రంలోని వికలాంగులంతా కారు, సారు కేసీఆర్ వైపే ఉన్నారన్నారు. ఏ రాజకీయ నేపథ్యం లేని తనను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని..పదేండ్లుగా తాను చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలు మూడోసారి గెలిపించాలని కోరారు.


నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.

NT-320501

**PLOT FOR SALE**

★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహేడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.

NT-318030




**WANTED**

★LAB TECHNICIANS/ NIGHT DUTY LAB TECHNICIANS, Contact No.98481 75581, 93466 05125

NTZ-308993

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.